తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
27 మార్చి 2024
పేజీలు : 08
Follow :

# నమ్మి గెలిపించండి..

# అండగా ఉంటా

## గెలిచిన ఓడిన మీ వెంటే ఉంటా..

- ట్రిపుల్ తలాక్ టు మైనార్టీల మహిళల కష్టాలు, బాధలు తీర్చింది మేమే
- మైనారిటీ మహిళల ఆత్మీయ సమ్మేళనంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ 2లో..



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

నన్ను గెలిపిస్తే మీకు అండగా నేనుంటానని ట్రిపుల్ తలాక్‌తో మైనార్టీ మహిళల కష్టాలు, బాధలు తీర్చింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ అని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ పుర, అభిబ్ నగర్ పరిధిలోని ఖాన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన మైనార్టీ మహిళల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. గెలిచినా ఓడినా మీ వెంటే, మీతోనే నేను ఉంటానని, ఈ ప్రాంత బిడ్డగా మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేయాలన్న తపన నాకు ఉందని, అందుకే నన్ను గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడి నుండి గెలిచినోళ్లు ఎవరు ఇక్కడి ప్రజలను ఏనాడూ పట్టించుకోలేదని, ఇక్కడి ప్రజలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థుల కోసం నావంతుగా నేను మంత్రిగా ఉన్న సమయంలో ఎంతో చేశానన్నారు.



# ఫోన్ ట్యాపింగ్‌తో ప్రశ్నించే గొంతును నొక్కిండ్రు..!

- నేను సైతం ఫోన్ టైపింగ్ బాదితున్నే
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఫోన్ టాపింగ్‌పై రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే 2లో..

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఫోన్ టాపింగ్‌పై మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ లో రాష్ట్రమంతా బాధితులేనని, అందులో నేను సైతం ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనని, గత 5 సంవత్సరాలుగా నా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

మరికల్ మండలంలోని రాకొండ, పల్లె గడ్డ గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళ వారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పరిశీలించారు. మండలంలోని రాకొండ గ్రామంలో ఫీడర్ ఛానెల్ పనులను చూసి, అక్కడ పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీ వేతనం డబ్బులు వచ్చాయా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య ఏమైనా ఉందా అని మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్ని బోర్లు ఉన్నాయి ? మీగతా 2లో..

## పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డికి సన్మానం

**వనపర్తి బ్యూరో మార్చి 26 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలో పెబ్బేరు మండలం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పెబ్బేరు మండలం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఎటుకూరి బుచ్చయ్య మండల అధ్యక్షులు బి రమేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు





## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన్నె జీవన్ రెడ్డి గెలిపించండి

### తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పసుల నీరజ్ అడ్వకేట్

**మక్తల్ మార్చి 26 (జనం సాక్షి)**

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన్నె జీవన్ రెడ్డి గెలిపించండని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపినట్లు తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్. పసుల నీరజ్ అన్నారు. ఈ సందర్భంగా పసుల నీరజ్ అడ్వకేట్ మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం గాంధీ భవన్ నుండి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన్నె జీవన్ రెడ్డి గెలిపించాలన్నారు. స్థానిక సంస్థల నిధులు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గత బిఆర్‌యస్ ప్రభుత్వం ఎంపీటీసీలకు నిధులు ఇవ్వలేదు, కనీసం గౌరవం కూడా ఇవ్వలేదు అలాంటి బిఆర్‌యస్ పార్టిని ఓడించాలని అన్నారు. 28వ రోజున నేను కూడా కొడంగల్ నుంచి ఓటు వేస్తానని జీవన్ రెడ్డి భారి మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో ప్రశ్నించే గొంతును నొక్కిండ్రు

**మొదటి పేజీ తరువాయి..**

రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల ఫోన్ ట్యాపింగ్ లు చేసి బెదిరింపులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ వ్యక్తి ప్రైవేటు జీవితంలోకి తొంగి చూసి, వారి స్వార్థానికి ఉపయోగించుకోవడం దుర్మార్గమైన చర్య గా, హేయమైన చర్య అని ఆయన మండి పడ్డారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు హరించే విధంగా ఆర్టికల్ 14,19,21 లను ఉల్లంఘనకు గురిచేస్తూ, నాటి మంత్రి, రాజకీయ ప్రత్యర్థుల మీద, వ్యాపారస్తుల మీద, పౌరహక్కుల నేతల మీద, పత్రికా విలేఖరులను మీద ఫోన్ ట్యాపింగ్ అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి వారి జీవితాలతో చెలగాటం ఆడుకున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయ నాయకులు పోలీసుల అపవిత్ర మైన కలయికతోనే ప్రజలు యొక్క స్వేచ్ఛకు విఘాతం కలిగించే విధంగా రీడింగ్ రూం, బెడ్రూం లోకి తొంగి చూసే విధంగా నాటి మంత్రి కి ఫోన్ ట్యాపింగ్ రికార్డు పోలీసులు అందించారని రాష్ట్ర డిజిపికి, సిట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ వారికి పూర్తి ఆధారాలు అందించానని ఆయన చెప్పారు. డిజిపి, సిట్ నేతృత్వంలో జరుగుతున్న విచారణ ను పూర్తి స్థాయిలో జరిపించాలని, ఎవరి ఒత్తిడి మేరకు, ఎవరి ఆదేశానుసారం అనధికార ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారో తెలియజేయాలని, ఫోన్ ట్యాపింగ్ కు చరమగీతం పాడాలని, దోషులు ఎవరైనా ఏ స్థాయిలోని వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మి గెలిపించండి.. అండగా ఉంటా

**మొదటి పేజీ తరువాయి..**

అన్నివర్గాల అభ్యున్నతి కోసం మోదీ ప్రభుత్వ పాలన సాగుతోందని, ఏ ఒక్క వర్గాన్ని కూడా వేరు చేయకుండా, నిరుపేదల అభ్యున్నతి కోసం మోదీ చేస్తున్నారని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం భాయి భాయి అన్న నినాదాన్ని మనమందరం గట్టిగా నమ్మితేనే అందరం సుఖసంతోషంగా ఉంటామని, కొందరి మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ప్రపంచంలోని చాలా దేశాలు మోదీ పాలనను చుసి ఆశ్చర్యపోయి ఆదర్శంగా తీసుకుంటున్నాయని అలాంటి నాయకుల్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని ఆమె విమర్శించారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీని చేయాలని మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలంటే తనను ఎంపి గా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి..**

ప్రస్తుతం ఎన్ని పని చేస్తున్నాయని ఆరా తీశారు. తాగునీటి క్లోరినేషన్ జరుగుతుందా ? ఎన్ని రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేస్తున్నారని అడిగారు.ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పల్లెగడ్డ గ్రామంలోనూ ఉపాధి పనులతో పాటు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలోని 60 కే ఎల్ సామర్థ్యం గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు.వాటర్ ట్యాంక్ ను ఎన్నిరోజులకు శుభ్రం చేస్తున్నారు? ఎంత బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఇంచార్జ్ ఎంపిడిఒ పావని, మిషన్ భగీరథ గ్రిడ్, ఎంట్రా ఏఈలు ఉదయ్, అభిలాష్, పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ. వెంకటేష్, అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మాజీ కౌన్సిలర్ మైనార్టీ నాయకుడు బి ఆర్ ఎస్ నాయకుడు నవాజ్ మూస మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, పిసిసి సభ్యులు చిట్టెం అభిజయ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్, శివారెడ్డి, బండి వేణుగోపాల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కృష్ణ మార్చి 26 (జనం సాక్షి)**

మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం వారి సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం పోలీసులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదల వాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవు తారని మరియు ఆర్థికంగా



కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయ పడతారని అలాగే గ్రామాలలో అసాంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు కానిస్టేబుల్స్ సురేందర్ గౌడ్, శేఖర్, రుక్య నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు

**మక్తల్ మార్చి 26 (జనంసాక్షి)**

జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడలకు శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ డి వి. చారి, పిఈటి సి. అమ్రేష్ బుధవారము తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాల బాలికల సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడా ఎంపికలో మక్తల్ శాంతి నికేతన్ పాఠశాల బాల బాలికలు బి. మధుప్రియ, బి మహేశ్వరి, బి. వెంకటేష్ పాల్గొని జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ డి వి .చారి, పి ఈటిసి. అమ్రేష్ తెలిపారు. మా శాంతినికేతన్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనందులకు సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 28 నుండి 31 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఘజియాబాద్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో తెలంగాణ జట్టు తరుపున ఆడుతారని తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బి. మధుప్రియ, బి .మహేశ్వరి, బి. వెంకటేష్ ఈ నెల 26న ఉత్తరప్రదేశ్ కు తరలి వెళ్లినట్లు



పిఈటి సి. అమ్రేష్ తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాల బాలికలను, అందుకు కృషిచేసిన పిఈటి, సి. అమ్రేష్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ డివి. చారి, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులలో 39.36 లీటర్ల మద్యం పట్టివేత

**మక్తల్ మార్చి 26 (జనంసాక్షి)**

టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా నిల్వ ఉంచిన 39.36 లీటర్ల మద్యం పట్టుకున్న సంఘటన ఊట్కూర్ మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నపోర్ల గ్రామానికి చెందిన రంగం రవి అనే వ్యక్తి కిరాణం షాప్‌లో నిల్వ ఉంచినదున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 39.36 లిటర్ల లిక్కర్ వాటి విలువ 20.091/- రూపాయల విలువ గల మద్యం పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా తన కిరణం లో మద్యం నిల్వ ఉంచిన రంగం రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్టు షాపులలో మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్మిన, సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 26 (జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ పూర్తి చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఎన్ఐసి, విసి హాల్‌లో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి



చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు ప్రిసైడింగ్ అధికారులు ,సహాయ ప్రిసైడింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 8363 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజా రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఐఒ-ఎన్ఐసిజి విద్యాసాగర్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా విద్యాధికారి

**వెల్దుర్తి మార్చి 26 (జనం సాక్షి)**

వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ మంగళవారం నాడు పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు ఎక్కడ కూడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేవని ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాలు ఉండగా 10300 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు పోలీస్ స్టేషన్ లేని గ్రామాలలో గల 16 పరీక్ష కేంద్రాల్లో సెట్టింగ్ స్క్వాడ్లను నియమించామన్నారు ప్రతి పరీక్షా కేంద్రం ఆవరణ అంతా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో రాధా కృష్ణతోపాటు మండల విద్యాధికారి అరికల యాదగిరి కూడా పాల్గొన్నారు.



# తాళం వేసిన ఇంటిని లూటీ చేసిన దొంగలు

- ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగతనానికి పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు
- వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వెల్లడి
- వనపర్తి ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచన



**వనపర్తి బ్యూరో మార్చి 26 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా వనపర్తి మండలం అంజనగిరి గ్రామంలో కావలి గేరి లో కావలి శిరీష పనిమీద ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా అదును చూసి ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులకు ఉన్న తాళం విరగొట్టి ఇంట్లో ఉన్నటువంటి బీరును పగలగొట్టి అందులో ఉన్న అర్ధతులం బంగారు కమ్మలు అర్ధతులం బంగారు పుస్తెల గుండ్లు రెండు మాసాల బంగారు ముక్కుపుడక 15 తులాల వెండి కాల గొలుసులు మరియు 20వేల రూపాయల నగదును దొంగిలించారని వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వనపర్తి రూరల్ పరిధిలోని ప్రజలు పని మీద బయటకు వెళ్లిన పెళ్లిళు ఫంక్షన్ సమయంలో వెళ్ళినప్పుడు ఇల్లాలో ఉన్నటువంటి విలువైన వస్తువులు సామాన్లు జాగ్రత్త పెట్టుకొని వెళ్లాలని చోరీలు జరిగిన వెంటనే నిర్భయంగా వచ్చి ఫిర్యాదు చేయాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### అనుచిత కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

వనపర్తి రూరల్ పరిధిలోని అంజనగిరి గ్రామ శివారులో బోలంకి గుట్టలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న వెంటనే పేకాటలో పాల్గొన్న ఇద్దరు వ్యక్తులు 1. కోట్ల శ్రీనివాస్ రెడ్డి,2. ఆంజనేయులు ఇరువురి నీ వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్ రెడ్డి తన సిబ్బంది సహకారంతో చాకచక్యంగా పట్టుకొని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వారి నుండి రెండు బైకులు ,రెండు సెల్ ఫోన్లు,104 పేక ముక్కలను మరియు 160,40/- రూపాయలను స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు.

## శేషంపల్లి నరసింహా నాయుడిని పరామర్శించిన మల్దకల్ ఆలయ వ్యవస్థాపక వంశీయులు ప్రహ్లాదరావు

**మల్దకల్ మార్చి 26 (జనంసాక్షి)**



మండలంలోని శేషంపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల నాయకుడు నరసింహా నాయుడుకు వెన్నెముక ఆపరేషన్ నిమిత్తమై హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర (తిమ్మప్ప) స్వామి దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారీ ప్రహ్లాదరావు మంగళవారం అపోలో ఆస్పత్రికి చేరుకొని బిజెపి పార్టీ మండల నాయకుడు నరసింహ నాయుడిని పరామర్శించారు.శేషంపల్లి నరసింహ నాయుడు త్వరగా కోలుకోవాలని మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి ఆశీస్సులు వుంటాయని,మనోధైర్యం కల్పించారు.

# టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలి

## బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫీజులను ఒక్కొక్క పేపర్ 200 రూపాయల నుండి 1000 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ లో పేర్కొన్నదాని, పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు చెప్పి ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు పోటీపడే అభ్యర్థులకు ఫీజులు పెంచడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇది నిరుద్యోగులపై భారం కాబోతుందని , కావున అందరి విద్యార్థుల, నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో 200 ఉన్న ఫీజులు ఇప్పుడు 1000 రూపాయలుగా నిర్ణయించగా,300 ఉన్న ఫీజును 2000గా పెంచడం పట్ల విద్యార్థులకు, నిరుద్యోగులకు భారం కాబట్టి గతంలో ఉన్నట్లే 200, 300 పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

# ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో పెద్ద స్కాం చేసిన బీజేపీ

## టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొలేకే పార్టీకి సంబంధించిన బ్యాంకు ఖాతాలను కుట్రపూరితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఫ్రీజ్ చేయించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతో పార్టీకి సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీయాలనే లక్ష్యంతోనే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడిందన్నారు. ఎన్నికుట్రలు చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవర ఆపలేరని అన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో బీజేపీ ప్రభుత్వం పెద్దస్కాం చేసిందని ఆయన ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఎలక్ట్రోల్ బాండ్లను తీసుకునేలా పెద్ద కంపెనీలపై ఒత్తిడి చేసిందన్నారు. దేశంలోని 38 పెద్ద కంపెనీలకు 179 కాంట్రాక్టులు ఇవ్వడంలో ఆంతర్యమేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు . ఒకపక్క కాంట్రాక్టులు ఇచ్చి మరో పక్క డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీల ఎలక్ట్రోల్ బాండ్లను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే ఐదు నెలల సమయం కావాలని ఎస్బీఐ అంటుందని, బీజేపీని కాపాడడం కోసం ఇంత వ్యవధి కోరుతున్నారా అని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిన్నంబావి మార్చి 26 (జనం సాక్షి)**

చిన్నంబావి మండలం చిన్నదగడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుజ్జుల నాగేష్ నాయుడు అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్, మరియు మందడి చిదంబర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో, ప్రభుత్వం తరఫున ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీలత రెడ్డి, చిన్నంబావి మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరం రెడ్డి, రామచంద్ర రెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, తేజ రెడ్డి, రంజిత్ కుమార్, వడ్డేమాన్ బిచ్చన్న, కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నంది పుల్లారెడ్డి, బక్కీ శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ యాదవ్, చిన్నదగడ ఉపసర్పంచ్ గంగాధర్ యాదవ్, శంకర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, దగడపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వట్టెపు కిషోర్ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి మార్చి 26(జనం సాక్షి)**



కల్వకుర్తి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ యాత్ మండల అధ్యక్షుడు కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు బంగారు మైసమ్మ దేవాలయం వద్ద కేక్ కట్ చేసి గజమాలతో శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్,కల్వకుర్తి దళిత జర్నలిస్టుల పోరం నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేశ్, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ జాగృతి అధ్యక్షులు దారమోని గణేష్, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి వట్టెపు శీను, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జనరల్ సెక్రెటరీ వట్టేపు గణేష్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేందర్, ఎస్సీ సెల్ కార్యదర్శి విష్ణు, శివ, డిఎస్పి కరాటే రాజు మహారాజ్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ విజయ్ , బుడుమ పాండ, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాలస్వామి కుటుంబానికి అండగా ఉంటాం

### వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్

**వనపర్తి బ్యూరో మార్చి 26 (జనం సాక్షి)**



వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీనగర్ 20వ వార్డు లో మరణించిన కుటుంబానికి అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భరోసా ఇచ్చారని వనపర్తి కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ తెలిపారు. .వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 20వ వార్డుకు చెందిన పోతులపల్లి బాలస్వామి మరణించారు. వార్డు చెందిన కురటి నరేష్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా స్థానిక కౌన్సిలర్ పాకనాటి కృష్ణయ్య ,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ సురేష్ శీను అందరు కలిసి మరణించిన పోతుల పల్లి బాలస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# హోమ్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

**వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**




**వనపర్తి బ్యూరో మార్చి 26 (జనం సాక్షి)**
పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ఓటర్లు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ తోపాటు పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు మంగళవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ హోమ్ ఓటింగ్ ఎవరికి ఇవ్వాలి, పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హోమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈ ప్రక్రియలో పాల్గొనే డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. వయస్సు పైబడి ఆరోగ్యం సహకరించక, దివ్యాంగులు పోలింగ్ స్టేషన్ వరకు నడవలేక, లేదా ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ స్టేషన్ వెళ్లి ఓటు వేయలేని పరిస్థితిలో ఒక్క ఓటరు మిగిలిపోవద్దని సూచించారు. దీనికొరకు పకడ్బందీగా ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 లేదా 12 డి అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సురేష్, తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రణీత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిట్టెం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం గోపాల్ పేట వీధికి చెందిన ప్రణీత కుటుంబాన్ని మంగళవారం నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి పరామర్శించారు. చిన్న పిల్లలు హోళి సంబరాలు జరుపుకుంటున్న సమయంలో అపశ్రుతి చోటు చేసుకుని మినీ వాటర్ ట్యాంక్ కులి సిమెంట్ దిబ్బలు ఒక్కసారిగా అమ్మాయి లక్ష్మి ప్రణీతపై పడటంతో తీవ్ర గాయలతో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే.. ప్రణీత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెల్పి ప్రణీత కుటుంబ సభ్యులకు డబల్ బెదురూమ్ ఇంటినిమంజూరుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, వెంకటేష్ గౌడ్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్కు పాల్పడటం జరుగుతుందనీ ఆలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కావున యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్పీ కోరారు.ఎన్నికల సమయంలో దృష్టంతా ఎన్నికలవైపు ఉంటుందని అనుకోవద్దని ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. చాలామంది యువకులు సులువుగా డబ్బులు సంపాదించాలని బెట్టింగ్ పాల్పడి ఆర్థికంగా అప్పులపాలై ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంటుందనీ అన్నారు. అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని అన్నారు.క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ,అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు

**కొమురవెల్లి మార్చి 26 (జనం సాక్షి)**
రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మంగళవారం హైదరాబాద్లోని స్వగృహంలో కొమురవెల్లి మండల గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వ కంగా కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్డ స్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ముత్యం లక్ష్మయ్యగౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు ముత్యం నర్సింలు గౌడ్, బూడిగే గురువయ్య గౌడ్, దొడ్ల బిక్షపతిగౌడ్, దొమ్మాట సత్తయ్య గౌడ్, మారగోని బిక్షపతి గౌడ్, ముత్యం ఉప్పలయ్య గౌడ్, ముత్యం పర్శరాములు గౌడ్, ముత్యం యాదగిరి గౌడ్, ముత్యం నాగరాజు గౌడ్, ముత్యం నర్సింలు గౌడ్ పాల్గొన్నారు.



# సమగ్ర వ్యవసాయంపై అవగాహన

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన అధికారులు**

**మల్దకల్ మార్చి 26 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11:45 నిమిషాల వరకు వ్యవసాయ శాఖఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్, దృశ్యశ్రవణ విధానం ద్వారా అవగాహన కార్యక్రమం లోభాగంగా వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుండి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నందు సమగ్ర వ్యవసాయం గురించి పూర్తి వివరాలు అవగాహనా గురించి డాక్టర్.ఎం గోవర్ధన్ డ్రోన్లతో వ్యవసాయం దాని ఉపయోగాలు ప్రయోజనాల గురించి డా.యన్.రామగోపాల వర్మ. వివరించారు. అనంతరం రైతులకు శాస్త్రవేత్తలకు పైన పేర్కొన్నటువంటి అంశాలపై ముఖాముఖి చర్చ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంని రైతువేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిఏఓ గోవింద్ నాయక్, ఏడిఏ సంగీత లక్ష్మి, ఏఓ రాజశేఖర్, ఏఈఓలు రైతులు వీక్షించారు.

# కేంద్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలి



**పేద ప్రజలకు న్యాయం చేయలేని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు**

**పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రామలింగం**

**మఖ్తల్ మార్చి 26 (జనం సాక్షి)**
కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రామలింగం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పది సంవత్సరాలుగా అధికారంలో ఉంది ఈరోజు వరకు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని అన్నారు. రైతులకు మహిళలకు ప్రతి ఒక్కరికి జీరో అకౌంట్ ఓపెన్ చేస్తే 10 లక్షలు అకౌంట్లో వేస్తానని బిజెపి నాయకులు ఈరోజు వరకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు జీవనాధారమైన వ్యవసాయానికి నీరు అందించాలన్నారు. రుణాలు మాఫీ రైతుబంధు డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగేగుతుంటే పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఈ రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు పెరగడం వల్ల వారి కుటుంబాలకు భారమవుతున్నట్లు దానిని వెంటనే తగ్గించి పాత ఫీజు ఎలా ఉందో అదేవిధంగా కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్న, మల్లేష్, రాజన్న, శ్రీరామ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.